జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శుక్రవారం | 20-6-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 374 పేజీలు: 4 వెల : రూ.7



# సైబర్‌కు.. సిబ్బంది కొరత

* ఉన్న సిబ్బందిపై పనిభారం
* రోజురోజుకూ పెరుగుతున్న సైబర్ కేసులు
* పెండింగ్‌లో పలు ఫ్రాడ్ కేసులు
* నిపుణుల కొరతే కారణం



**శ్రీకాకుళం క్రైం, జూన్ 19(వార్త):** జిల్లాలో రోజురోజుకూ సైబర్ నేరాలు పెరుగుతున్నాయి. ఆయా పోలీస్‌స్టేషన్లలో కొందరు ఫిర్యాదులు చేస్తుండగా, మరికొందరు బయటకు చెప్పుకోలేక ఫిర్యాదు చేసేందుకు వెనుకంజ వేస్తున్నారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన లేకపోవడంతో చాలామంది మోసపోతున్నారు. పోలీసులు విద్యాసంస్థల్లో అవగాహన కల్పిస్తున్నప్పటికీ కొందరు మోసపోతునే ఉన్నారు. ఇటీవల ఓ వైద్యురాలిని కొందరు మోసగించి లక్షలు దోచేసిన ఘటన తెలిసిందే. ఈ కేసును జిల్లా పోలీసులు ఛేదించారు. సైబర్ మోసగాళ్ల ఉచ్చులో జిల్లాకు సంబంధించి ఐటీ కోర్ విభాగం, సైబర్ విభాగంలో ఉన్న సిబ్బంది పనితీరులో మంచి ప్రావీణ్యం కనబరుస్తూ సైబర్ ఫ్రాడ్స్ కేసులు ఛేదిస్తున్నారు. ఇటీవల పెద్ద ఎత్తున సెల్‌ఫోన్లు రికవరీ కూడా చేశారు. అలాగే మరిన్ని కేసులను కూడా ఇట్టే పరిష్కరించగలుగుతున్నారు. అయితే సైబర్ విభాగం, ఐటీ కోర్ విభాగంలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. ఐటీ కోర్ విభాగంలో ఓ ఏఎస్ఐతో కలిపి పది మంది సిబ్బంది ఉన్నారు. వారిలో హెచ్‌సీలు ముగ్గురు, ఏడుగురు కానిస్టేబుళ్లు. సైబర్ సెల్ విభాగానికొస్తే ముగ్గురు కానిస్టేబుళ్లు మాత్రమే ఉన్నారు. రెండు విభాగాలకు ఇన్‌చార్జి సీఐ ఉన్నారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు అధికమవుతున్నాయి. కేసులు కూడా అధికంగానే నమోదవుతున్నాయి. సిబ్బంది కొరత, ఉన్న సిబ్బందిపై పనిభారం వల్ల చాలా వరకూ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇటీవల చోరీ కేసులు, నకిలీ కరెన్సీ, మిస్సింగ్, బెట్టింగ్, గ్యాంబ్లింగ్ వంటి కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. టెక్నికల్‌గా ఛేదించే సైబర్ నిపుణుల కొరత ఉండడంతో కేసులు పరిష్కారంలో జాప్యమవుతోందన్న ఆయా విభాగాలకు చెందిన సిబ్బందే చెబుతున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక జిల్లాకో సైబర్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించినా అది కేవలం నీటిమూటలుగానే మారింది. ఇకనైనా జిల్లా పోలీస్ బాస్ స్పందించి సైబర్, ఐటీ కోర్ విభాగంలో నిపుణులైన వారిని నియమించి సిబ్బంది కొరతను అధిగమిస్తే కేసులు సత్వరం పరిష్కారమయ్యే అవకాశం ఉంది.

# యోగాంధ్రకు.. భారీ ఏర్పాట్లు

* విశాఖలో మోడీ పాల్గొనే కార్యక్రమానికి జిల్లా నుంచి 20 వేల మంది
* ట్రయల్ రన్ విజయవంతం
* ఏర్పాట్లు పర్యవేక్షించిన కలెక్టర్





**శ్రీకాకుళం, జూన్ 19(వార్త):** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని విశాఖపట్నంలో ప్రధాని మోదీ హాజరయ్యే 'యోగాంధ్ర 2025' కార్యక్రమానికి జిల్లా నుంచి 20 వేల మందిని తరలించేందుకు అధికారులు భారీ ఏర్పాట్లు చేపట్టారు. ఈ నేపథ్యంలో 430కి పైగా బస్సులు కేటాయించగా, బుధవారం ఆయా బస్సుల ఇన్‌చార్జిలు, స్థానిక శాసనసభ్యులు, ఇతర ముఖ్య అధికారులతో కలసి కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ట్రయల్ రన్ నిర్వహించారు. బస్సులు విశాఖ సరిహద్దు బోయపాలెం చేరుకునే సమయంలో అక్కడి పోలీసు బలగాలు జిల్లా బృందాన్ని స్వాగతించను న్నాయి. బస్సుల్లో ప్రయాణించే ప్రతి బృందానికి బాధ్యత వహించే ఇన్‌చార్జిలను కలెక్టర్ స్వయంగా ఎంపిక చేశారు. బస్సులు, పార్కింగ్ ప్రాంతాలు, వేదికల వరకూ రాకపోకల ఏర్పాట్లు, పాల్గొనేవారికి అందించే అల్పాహారం, టీ-షర్టులు, మ్యాట్లు, వాటర్ ప్యాకెట్లు, మరుగుదొడ్ల లొకేషన్లను కలెక్టర్ ఆయా ప్రజా ప్రతినిధులతో కలిసి తుది పరిశీలన చేశారు. వేదికలో సీ-16 బ్లాక్ నుంచి మొత్తం 24 బ్లాక్‌లను భీమిలి బీచ్ రోడ్‌లో జిల్లాకు కేటాయించినట్టు సమాచారం. బస్సుల్లో అందించే అల్పాహారాన్ని ఏ ప్రాంతంలో పొందుపరచాలి, ప్రదేశాల వద్ద ఉన్న సహాయకుల సమన్వయం ఎలా ఉండాలి, ట్రాఫిక్, వైద్యం, తాగునీటి వంటి విభాగాల సమీకరణపై పూర్తిస్థాయిలో పునరాలోచనలు జరిగాయి. అనుభవజ్ఞులైన అధికారులు ప్రతి అంశాన్ని సూక్ష్మంగా సమీక్షిస్తూ యోగాంధ్రను విజయవంతం చేయాలన్న పట్టుదలతో పనిచేస్తున్నారని అధికార వర్గాలు తెలిపాయి. ఈ ట్రయల్ రన్‌కి విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, శాసనసభ్యులు గొండు శంకర్, నడుకుదుటి ఈశ్వరరావు, కూన రవికుమార్, బగ్గు రమణమూర్తి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, సుడా చైర్మన్ కొరికాన రవికుమార్ తదితరులు హాజరయ్యారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## గురుకులాల్లో మిగులు సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం



**శ్రీకాకుళం, జూన్ 19(వార్త):** జిల్లాలోని అంబేద్కర్ గురుకుల విద్యాలయాల్లో 6, 7, 8, 9వ తరగతుల్లో మిగిలిన సీట్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గురుకుల సమన్వయకర్త గ్రేస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థి/విద్యార్థినులకు జిల్లావ్యాప్తంగా బాలురకు దుప్పలవలస, బాలికలకు ఎచ్చెర్లలో ఈ నెల 25న ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తామన్నారు. వెనుకబడిన వర్గాల విద్యార్థి/విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె ఆ ప్రకటనలో కోరారు. ఇతర వివరాలకు 9701736862/9000314209 సెల్ నెంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు.

# కిడ్నీ రోగులకు మెరుగైన సేవలే లక్ష్యం

**-జడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ**

**శ్రీకాకుళం, జూన్ 19(వార్త):** జిల్లా అభివృద్ధిపై దృష్టిపెట్టి అన్ని రంగాలపై సమీక్షలు కొనసాగుతున్నాయని జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. గురువారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో 1వ, 2వ, 4వ, 7వ స్థాయీ సంఘాల సమావేశాలకు ఆమె అధ్యక్షత వహించారు. సమావేశాల్లో వివిధ శాఖల అధికారుల నివేదికలను పరిశీలించి, పలు కీలక సూచనలు చేశారు.

**కవిటి%-సోంపేటకు డయాలసిస్ సేవలు పెంచాలి**

4వ స్థాయి సంఘ సమావేశంలో ఆరోగ్య శాఖపై సమీక్ష జరిపారు. కవిటి, సోంపేట ప్రాంతాల్లో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు డయాలసిస్ సదుపాయాలు తక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. డయాలసిస్ బెడ్‌లు పెంచాలని అధికారులను ఆదేశించారు. రణస్థలం జెడ్పీటీసీ సభ్యుడు టి.సీతారం అక్కడి సీహెచ్సీ లో డయాలసిస్ యూనిట్ ఏర్పాటు చేయాలంటూ విన్నవించారు.




**పింఛన్ల జాబితాల్లో పెండింగ్ తొలగించాలి**

2వ స్థాయి సంఘ సమావేశంలో డీఆర్‌డీఏ, డబ్ల్యూఎంఏ పనులపై సమీక్ష చేపట్టారు. ఎంపీడీవోల లాగిన్‌ల్లో పింఛన్ అర్హుల వివరాలు పెండింగ్‌లో ఉండ డాన్ని గుర్తించిన చైర్‌పర్సన్, తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. చేపట్టిన పనులకు బిల్లులు వెంటనే చెల్లించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**ఉద్దానం ప్రాజెక్ట్ పైప్‌లైన్ల లీకేజీలపై దృష్టి**

7వ స్థాయీ సంఘ సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ పనులపై సమీక్ష నిర్వహించారు. ఉద్దానం ప్రాంతంలో నీటి పైప్‌లైన్లు చాపకింద నీరులా లీకవుతున్నాయని పిరియా విజయ అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే మరమ్మతులు చేపట్టి నీటి వృథా తగ్గించాలని సూచించారు.

**విద్యుత్ సరఫరాలో అంతరాయాలు వద్దు**

1వ స్థాయి సంఘంలో విద్యుత్ శాఖపై సమీక్ష జరిగింది. జిల్లాలో లో వోల్టేజి సమస్యలపై స్పందించిన చైర్‌పర్సన్, విద్యుత్ సరఫరా మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు.

**అన్నిశాఖల ప్రగతిపై సమీక్ష**

ఉదయం సమావేశాల అనంతరం మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు 3వ, 5వ, 6వ స్థాయీ సంఘ సమావేశాలు నిర్వహించారు. సంబంధిత శాఖల అధికారులు తమ శాఖల ప్రగతిని వివరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రజాపరిషత్ సీఈవో ఎల్.ఎన్.వి. శ్రీధర్ రాజా, డిప్యూటీ సీఈఓ డి. సత్యనారాయణ, జడ్పీటీసీ సభ్యులు, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, జడ్పీ సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యాభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం

**పలాస, జూన్ 19 (వార్త) :** విద్యాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. గురువారం కాశీబుగ్గ సాయి కాలనీలో ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాలను ఆమె ప్రారంభించారు. తొలి విద్యార్థికి అడ్మిషన్ చేశారు. పుస్తకాలు, యూనిఫాం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులను బడి బయట ఉంచకుండా పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్‌కు దీటుగా మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్, ఎంపీడీవో వసంత్ కుమార్, ఎంఈఓ శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానో పాధ్యాయులు భారతి, కళ్యాణి, ఏఎంసీ చైర్మన్ మల్లా శ్రీనివాసరావు, విద్యా కమిటీ చైర్మన్ వరలక్ష్మి, దువ్వాడ హేంబాబు చౌదరి, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోలాటం గురువు ధనంజయరెడ్డికి ఘన సన్మానం



**ఇచ్ఛాపురం, జూన్ 19(వార్త):** బొడ్డఖాళీ గ్రామంలో కళ్యాణ వెంకటేశ్వర ఆలయ 22వ వార్షికోత్సవం సందర్భంగా స్వామి వారి కళ్యాణ మహోత్సవం గురువారం జరిపారు. ఆ గ్రామ మహిళలు జానపద కోలాట గురువు తిప్పన ధనంజయ రెడ్డి ఆధ్వర్యంలో కోలాటం ప్రదర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, గ్రామ పెద్దలు, కోలాటం సభ్యులు, ఆర్గనైజర్లు ఆధ్వర్యంలో ధనంజయరెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కారింగి మోహనరావు, ఆర్గనైజర్ లండ కృష్ణారెడ్డి, తిప్పన జలంధర్ రెడ్డి, శంకర్, నూకయ్య, టి.బరంపురం, సర్పంచ్ కారంగి త్రినాథ్ రెడ్డి, కరగానా లక్ష్మీనారాయణ, చలపరాయి వినోద్‌కుమార్, దూట్ల వెంకటేశం, కూర్మారావు, లక్ష్మీనారాయణ, లండ ఉదయ్‌కుమార్, బచ్చు మోహన్‌రావు, లింగ రాజు, లండ చిన్న తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ షాపుల వేలం పాటలకు కౌన్సిల్ ఆమోదం

**ఇచ్ఛాపురం, జూన్ 19(వార్త):** ఇచ్ఛాపురం మున్సిపాలిటీ పరిధిలో ఖాళీగా ఉన్న 10 షాపులకు నిర్వహించిన వేలం పాటలను కౌన్సిల్ ఆమోదించింది. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ అత్యవసర సమావేశం జరిగింది. గర్ల్స్ హైస్కూల్ పక్కన ఉన్న 4 షాప్‌లకు నిర్వహించిన పాటల్లో బైరాగి రవికిరణ్, బైరాగి మాధుర్, బైరాగి వంశీధర్, రత్నాల చంద్రశేఖర్‌కు కేటాయిస్తూ కౌన్సిల్ ఆమోదించింది. షరాబు వీధి పక్కన ఉన్న 6 షాప్‌లకు చిన్నల రాజ్యలక్ష్మి, ఆనంద్ కుమార్ దాస్, పచ్చిగోళ్ల కామేశ్వరరావు, ప్రత్తి రాగమంజరి, బత్తుల వీరరాజు, ప్రత్తి యశ్వంత్‌కు కేటాయిస్తూ కౌన్సిల్ ఆమోదించింది. ఒకటి, రెండో నెంబరు షాపులకు ఇద్దరేసి పాటదారుల రావడంపై తొమ్మిదో వార్డు కౌన్సిలర్ బచ్చు జగన్ అనుమానం వ్యక్తం చేశారు. ఇప్పుడు ఎవరు షాప్‌లు పాడారో వారే నిర్వహించాలని సూచించారు. సమావేశంలో కమిషనర్ రమేష్, వైస్ చైర్‌పర్సన్ లాభాల స్వర్ణ మణి పాల్గొన్నారు.




## తెలుగుదేశం జెండా ఎగురవేస్తాం



**ఇచ్ఛాపురం, జూన్ 19(వార్త):** రానున్న స్థానిక ఎన్నికల్లో ఇచ్ఛాపురం మండలంలో తెలుగుదేశం జెండా ఎగుర వేస్తామని పార్టీ అధ్యక్షుడు లోపింటి పద్మనాభం అన్నారు. బొడ్డబడలో గ్రామ పార్టీ అధ్యక్షుడు పంచనన ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్.పద్మనాభం, దక్కత కామేశ్వరరావు, మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీరావు, మెరుగు సూర్యనారాయణ రెడ్డిని గ్రామస్తులందరూ కలిసి ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో ఎస్.సహదేవ్, ఎం.సూర్యనారా యణ, ప్రకాశ్, గిన్ని బాలరాజు, మురళి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీలో ముగ్గురికి కారుణ్య నియామకాలు



**శ్రీకాకుళం, జూన్ 19(వార్త):** ఉద్యోగంలో ఉండగా మరణించిన వారి సేవలను మరచిపోలేమని, వారి కుటుంబాలను ఆదుకోవడం తమ బాధ్యతని జడ్పీ చైర్ పర్సన్ పిరియా విజయ అన్నారు. పదవీ విరమణకు ముందే మరణించిన ముగ్గురు ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ఉద్యోగ నియామక పత్రాలను గురువారం మధ్యాహ్నం ఆమె జెడ్పీ బంగళాలో అందజేశారు. పాణిగ్రాహి సిద్ధేశ్వర్ ఎంపీపీ కంచిలిలో ఆఫీస్ సబార్డినేట్‌గా నియమితులయ్యారు. బిడ్డిక మధుశ్రీ ఎంపీపీ సీతంపేటలో ఆఫీస్ సబార్డినేట్‌గా, ఇళ్ల మేఘనా ఎంపీపీ గారలో ఆఫీస్ సబార్డినేట్‌గా నియామకం పొందారు. కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ సీఈవో ఎల్.ఎన్.వి. శ్రీధర్ రాజా, డిప్యూటీ సీఈవో డి. సత్యనారాయణ, పరిపాలనాధికారి (సి-సెక్షన్) ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బొడ్డఖాలి ఆలయంలో ఎమ్మెల్సీ పూజలు

**ఇచ్ఛాపురం, జూన్ 19(వార్త):** బొడ్డకాలి గ్రామం కళ్యాణ వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎంపీపీ చామంతి దంపతులు పాల్గొన్నారు. అర్చకులు గ్రామస్తులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం పెద్ద ఎత్తున విశేష పూజలు జరిగాయి.



# వ్యాపారులకు అండగా ఉంటా

**-పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**

**పలాస, జూన్ 19(వార్త):** వ్యాపారులకు ఎటువంటి సమస్య వచ్చినా తాము అండగా ఉంటామని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష భరోసా ఇచ్చారు. గురువారం వారు ఎమ్మెల్యేను తన కార్యాలయంలో కలిశారు. బెల్లం విక్రయిస్తున్నామని ఎక్సైజ్ అధికారులు పలుమార్లు దాడులు జరిపి, నోటీసులు జారీ చేస్తున్నారని, దీంతో స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకోలేకపోతున్నాని వవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన శిరీష ఎక్సైజ్ అధికారులతో ఫోన్లో మాట్లాడి వ్యాపారులకు ఇబ్బంది పెట్టవద్దని చెప్పారు. కలిసిన వారిలో ఎస్.ప్రసాద్, టి.సుధాకర్, కె.వెంకటరమణ, టి.తవిటిరాజు, జె.నరేష్, జె.నాగరాజు, పి.రమణ, టి.రవి, టి.విజయ్, ఎం.సత్యనారాయణ, పెంట కళ్యాణ్ తదితరులు ఉన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## మొబైల్ ఐసిటిసి వాహనం ప్రారంభం

**శ్రీకాకుళం, జూన్ 19(వార్త):** జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయం నందు గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా కె.అనిత, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ నియంత్రణ విభాగం అధికారి డా.టి.శ్రీకాంత్ నేతృత్వంలో సమగ్ర ఆరోగ్య ప్రచారం నిర్వహించారు. మొబైల్ ఐసిటిసి వాహనం ప్రారంభించారు.





## 'బోయిన'ను పరామర్శించిన ఎమ్మెల్యే

**పలాస, జూన్ 19(వార్త):** ప్రముఖ పారిశ్రామికవేత్త, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, బోయిన గోవిందరాజులు మాతృమూర్తి మరణించడంతో వారి కుటుంబాన్ని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, మాజీ ఎమ్మెల్యే గౌతు శివాజీ గురువారం పరామర్శించారు. దివంగత ప్రేమకుమారి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో పలాస ఏఎంసీ చైర్మన్ మల్ల శ్రీనివాసరావు, పలాస టీడీపీ నేత శాసనపురి మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఈదుపురం క్షతగాత్రులకు విప్ పరామర్శ



**ఇచ్ఛాపురం, జూన్ 19(వార్త):** ఈదుపురం లో జరిగిన ఘర్షణ లో గాయాలు అయిన క్షతగాత్రులను విప్ బెందాలం అశోక్, మండల, పట్టణ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పరామర్శించారు. ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు.

## లక్ష్మీపురంలో అధ్వానంగా రోడ్లు



**ఇచ్ఛాపురం, జూన్ 19(వార్త):** బాలకృష్ణాపురం పంచాయతీ లక్ష్మీ పురంలో రోడ్లు అధ్వాన స్థితిలో ఉన్నాయి. వర్షం వస్తే గ్రామం మొత్తం బురదతో నిండి పోతుందని గ్రామస్థులు వాపోతున్నారు. తక్షణమే రోడ్లు నిర్మించాలని వారు కోరారు.

## వెన్నుపోటు పుస్తకావిష్కరణ



**ఇచ్ఛాపురం, జూన్ 19(వార్త):** మండల వైస్సార్సీపీ ఆధ్వర్యంలో వెన్నుపోటు పుస్తకావిష్కరణ గురువారం జరిగింది. జగన్ అంటే నమ్మకం చంద్రబాబు అంటే మోసం అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ బోర పుష్ప, జడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి, పాతిర్ల రాజశేఖర్ రెడ్డి, నర్తు వరప్రసాద్, చల్ల దేవరాజు, కరింగి మోహన్‌రావు, లోపింటి దీనబంధు, దువ్వు వివేకానంద రెడ్డి, దుక్క ధనలక్ష్మి, ప్రియా నాయక్, తులసీరాం, త్రినాథ్, తేజ తదితరులు పాల్గొన్నారు.

## సికెల్ సెల్ ఎనీమియాను నివారించాలి

**శ్రీకాకుళం, జూన్ 19(వార్త):** శ్రీకాకుళం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారిణి, డాకె.అనిత గురువారం సికెల్ సెల్ ఎనీమియా బ్యానరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వ్యాధి నిర్మూలనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని కోరారు. సికెల్ సెల్ ఎనీమియా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయము నుంచి ఏడు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డా.మేరీ కాథరిన్, ఆర్.బి.ఎస్.కె నోడల్ ఆఫీసర్ డా.వెంకట్, రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు, పెంకి చైతన్యకుమార్, డిప్యూటీ డెమో మహంతి వెంకటేశ్వరరావు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్స్ ఎస్.విజయలక్ష్మి, పి.మోహిని, ఏ.ఎన్.ఎమ్, ఆశ వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.




# జామియా మసీదు అభివృద్ధికి కృషి

**-రాష్ట్ర మైనారిటీశాఖ మంత్రి ఫరూక్**

**శ్రీకాకుళం, జూన్ 19(వార్త):** శ్రీకాకుళంలోని చారిత్రాత్మక జామియా మసీదు అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని రాష్ట్ర మైనారిటీశాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ హామీ ఇచ్చారు. గురువారం ఆయన జీటీ రోడ్డులో ఉన్న పురాతన జామియా మసీదును సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక ముస్లిం పెద్దలు మంత్రికి ఘన స్వాగతం పలికారు. మసీదు చరిత్రను, ప్రాముఖ్యతను వివరించారు. ప్రధానమంత్రి 15 సూత్రాల అమలు కమిటీకి చెందిన బహదూర్ బాషా మాట్లాడుతూ... మసీదు చుట్టూ ఉన్న ప్రహరీ గోడ శిథిలావస్థకు చేరుకుందని, వెంటనే మరమ్మతులు చేసి, గోడ ఎత్తు పెంచాల్సిన అవసరం ఉందని మంత్రికి వివరించారు. ఇందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని వినతిపత్రం అందించారు. సంబంధిత అంశాలపై మంత్రి సానుకూలంగా స్పందించారు. వక్ఫ్ బోర్డ్ ద్వారా నిధులు



మంజూరు చేసి, మసీదు అభివృద్ధికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో షేక్ నిజాముద్దీన్, ఎండి అన్వర్బాషా, ఎండి రఫీ, అబ్దుల్ గఫర్ ఖాన్, షేక్ హుస్సేన్, షేక్ సలీం, షేక్ హైసన్, షేక్ అహ్మద్ తాజ్, రావుఫ్ ఖాన్, రహమతుల్లాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# పలాసలో పర్యటించిన సుడా అధికారులు



**పలాస, జూన్ 19(వార్త):** పలాసలో సుడా (శ్రీకాకుళం అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ) అధికారులు పర్యటించారు. విజయవాడకు చెందిన ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఎసెట్‌మేనేజ్ మెంట్ లిమిటెడ్ లీగల్ అడ్వయిజర్ సన్నిబాబు , సుడా ప్లానింగ్ ఆఫీసర్ అమరనాథ్, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ మోహన్ ప్రభుత్వ భూములను గుర్తించారు. పలాస పాత జాతీయ రహదారి ప్రక్కన ఆక్రమణకు గురైన వరద కాలువను విలువైన ప్రభుత్వ భూములను, అనంతపురం పరిధిలో ఆక్రమణకు గురైన సర్కార్ భూములను గుర్తించారు. ఇండస్ట్రియల్ ఏరియా, పాత జాతీయ రహదారి పక్కన నున్న ప్రభుత్వ భూముల్లో కమర్షియల్ కాంప్లెక్స్‌లు, కళ్యాణ మండపాలు నిర్మించనున్నట్లు సుడా ప్లానింగ్ ఆఫీసర్ అమరనాథ్ తెలిపారు. కొండ వాగులు ఆక్రమణకు గురవ్వకుండా వాటి సమీపంలో సోలార్ ప్లాంట్లు నిర్మించనున్నామని తెలిపారు.

# జీడికి మద్దతు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**పలాస, జూన్ 19(వార్త):** ఉద్దాన ప్రాంత జీవనాధారమైన జీడి పిక్కలకు మద్దతు ధర కల్పించి రైతుల నుంచి నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఏపీ జీడి రైతు సంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే గౌతు శిరీషను గురువారం ఆయన కలిసి జీడి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మద్దతు ధర పంటల జాబితాలో జీడి పంటను చేర్చాలన్నారు. జీడి బోర్డు, కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై ఆమె స్పందించి, జీడి సమస్యలను తాను అసెంబ్లీలో రెండు సార్లు ప్రస్తావించానని, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకెళ్లానన్నారు. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు దృష్టికి తీసుకెళ్లి జీడి పంటకు మద్దతు ధర కల్పించేలా చర్యలు చేపడతామని హామీ



ఇచ్చారు.

కార్యక్రమంలో జీడి రైతులు అంబటి రామకృష్ణ, కోనేరు రమేష్, మద్దు రాఘవరావు, అర్లి దనేశ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం టూ టౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో డ్రోన్ నిఘా



**శ్రీకాకుళం, జూన్ 19(వార్త):** శీకాకుళం రెండవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో గల శాంతినగర్ కాలనీ, పేట, నాగావళి రివర్ వ్యూ పార్కు, బలగ తదితర నదీ పరివాహక ప్రాంతాలు, పట్టణ చివర ప్రాంతాలలో నిర్మానుష్యమైన ప్రదేశాలలో డ్రోన్ నిఘా పెట్టి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్టు వేస్తున్నామని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ఆయన ఆదేశాల మేరకు గురువారం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నగర శివారు ప్రాంతాలలో బహిరంగంగా మద్యం సేవించడం , గంజాయి సేవించడం, పేకాట, ఈవ్‌టీజింగ్, చైన్ స్నాచింగ్ తడితర నేరాలు అడ్డు కట్టకు డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టి పాడుపడిపోయిన బంగ్లాలు, నివాస గృహాలు పై డ్రోన్ కెమెరాలతో చిత్రీకరించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు. కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## సమస్యలు పరిష్కరించాలి

**పలాస, జూన్ 19(వార్త):** మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ వారు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషను కోరారు. గురువారం ఆమెను తన కార్యాలయంలో వారు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆమె హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉమ, సత్యం, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



## 'భాష్యం'లో యోగాభ్యాసన

**శ్రీకాకుళం, జూన్ 19(వార్త):** ప్రతీరోజు 15 నుండి 20 నిమిషాల పాటు యోగా చేయడం వల్ల శక్తి సామర్థ్యాలు మెరుగు పడతాయని, తద్వారా మానసిక, శారీరక ధృడత్వం సాధ్యపడుతుందని భాష్యం లిటిల్ చాంప్స్ క్యాంపస్ ప్రిన్సిపాల్ ఆర్. సురేష్‌కుమార్ అన్నారు. యోగాంధ్రలో భాగంగా గురువారం పాఠశాల ఆవరణలో సుమారు 300 మంది విద్యార్థులు యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు యోగా వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. విద్యార్థులు జ్ఞాపకశక్తి చదువుపై ఏకగ్రత కోసం యోగా పాటించాలని దిశనిర్దేశం చేశారు. అనంతరం వైస్ ప్రిన్సిపాల్ వి.అనీల్‌కుమార్, అడ్మినిస్ట్రేటివ్‌హెడ్ గురుగుబెల్లి ఉమాస్పందన మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి రోజూ యోగాసనాలు వేయడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని, శారీరకంగా ధృడంగా తయారు కావడంతో చదువుపై శ్రద్ధ పెట్టే ఆస్కారం ఉంటుందని చెప్పారు. చిన్నారులతో పీటీ అధ్యాపకులు తమ్మినాన కిరణ్‌కుమార్, యోగా గురువులు నీలమణి, రమణ, హేమ సుందర్ ఆసనాలు వేయించారు. అలాగే ప్రభుత్వం నిర్దేశించిన ఆసనాల విశిష్టతను వివరిస్తూ ఒక్కో ఆసనం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.






## రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో జిల్లాకు 3వ స్థానం

**శ్రీకాకుళం, జూన్ 19(వార్త):** రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో జిల్లాకు గౌరవం దక్కింది. సీనియర్ విభాగంలో 3వ బహుమతిని జిల్లాకు చెందిన జి.వి. చంద్రశేఖర రావు అందుకున్నారు. ఈ అవార్డు కింద మెమెంటోతో పాటు రూ.20,000 చెక్కు అందజేశారు. ఈ అవార్డును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్, వివిధ శాఖల కమిషనర్లు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా తదితర అధికారులు అందజేశారు. జిల్లా తరఫున ప్రతినిధిగా పాల్గొన్న జి.వి. చంద్రశేఖర రావు ఈ గౌరవాన్ని సంపాదించడంతో జిల్లా అధికార యంత్రాంగం హర్షం వ్యక్తం చేసింది. పోటీలలో పాల్గొనేందుకు తనకు ప్రోత్సాహం అందించిన జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అవార్డు గ్రహీత చంద్రశేఖర రావును కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ అభినందించారు.

## అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సామూహిక యోగా శిక్షణ



**ఇచ్ఛాపురం, జూన్ 19(వార్త):** యోగా శిక్షణలో భాగంగా గురువారం ఉదయం సురంగి రాజా వారి గ్రౌండ్‌లో యోగా గురువు జి.కామరాజు మాస్టారు పర్యవేక్షణ లో సుమారు 500 మంది పిల్లలు, మహిళలు పెద్దలు ఆసనాలు, సూర్య నమస్కారాలు, ధ్యాన ముద్రలు సుమారు గంటసేపు ప్రాక్టీస్ చేశారు. తొలుత విమాన ప్రమాద మృతులకు సంతాప సూచకంగా 2 నిమిషాలు మౌనం పాటించారు.ముఖ్య అతిథి మున్సిపల్ కమిషనర్ రమేశ్ మాట్లాడుతూ యోగా ఉపయోగాలు తెలిపారు. అలయన్స్ క్లబ్ అధ్యక్షులు లోపింటి నరసింహ మూర్తి మాట్లాడుతూ యోగా మన జీవన విధానంలో భాగం కావాలన్నారు. జనసేన నాయకులు దాసరి రాజు, పతంజలి యోగా గురువు సంజీవ రెడ్డి, శాంతినికేతన్ స్కూల్ చైర్మన్ డి.కృష్ణమూర్తి, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు, క్రీడాకారులు, కరాటే, క్రికెట్ విద్యార్థులు, పెద్ద ఎత్తున మహిళలు, అలయన్స్ ప్రతినిధులు లక్ష్మణ్‌రావు, బత్తుల వెంకటరమణ, డి.గోపి, కాళ్ల నరసింహ, బాలకృష్ణ, యోగి, చాట్ల లోహిదాస్, బుజ్జి, ప్రకాష్, రవి, వెంకట రావు మాస్టర్ ఇతర సభ్యులు పాల్గొన్నారు. ధర్మపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈవో హెచ్‌ఎం ఎస్ విశ్వనాథం ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం జరిగింది.

## యోగ సాధనతో ఆరోగ్యం

**టెక్కలి, జూన్ 19(వార్త):** యోగ సాధనతో శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని బీజేపీ మండల అధ్యక్షుడు జర్జాన రాంజీ అన్నారు. స్థానిక సైనిక నగర్‌లో గురువారం ఆయన యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజూ యోగ చేయడంతో మానసికంగా చాలా సంతోషం కలుగుతుందని, ప్రతి ఒక్కరూ తమ జీవితంలో యోగా భాగం చేసుకుంటే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. 21న విశాఖపట్నంలో జరుగునున్న యోగా దినోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొంటున్నారని, ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



## యోగా దినోత్సవంలో పాల్గొనాలి

**-జిల్లా న్యాయమూర్తి జునైద్ అహ్మద్**



**శ్రీకాకుళం, జూన్ 19(వార్త):** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని, ప్రతి ఒక్కరూ యోగాలో పాల్గొని ఆరోగ్యంగా జీవించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా అన్నారు. "యోగ ఫర్ వన్ ఎర్త్ వన్ హెల్త్" అనే థీమ్‌తో ఈ నెల 21న యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గౌరవ అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ సుబ్బారెడ్డి సత్తి ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. యోగ కేవలం శరీరానికే కాదు, మనస్సుకు కూడా విశ్రాంతినిచ్చే సాధన అన్నారు. ప్రతి ఒక్కరూ దీన్ని జీవిత విధానంగా అవలంబించాలని సూచించారు. జాతీయ లోక్ అదాలత్‌లో రాజీకి వచ్చే క్రిమినల్, సివిల్ కేసులు జిల్లావ్యాప్తంగా పరిష్కారానికి రావాలని కోరారు. న్యాయసేవలు అందుబాటులో ఉంటాయని, సామాన్యులు హక్కులను వినియోగించుకోవాలని సూచించారు.

## రోజూ యోగా చేయండి ఆరోగ్యంగా ఉండండి

**మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు**

**పలాస, జూన్ 19(వార్త):** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పలాస పురపాలక సంఘం ద్వారా జరబోయే యోగా దినోత్సవ ఏర్పాట్లపై స్వచ్ఛంద సంస్థలు, ఎక్స్ సర్వీస్‌మెన్ యూనియన్, కాలేజీ ప్రిన్సిపాల్, సచివాలయ కార్యదర్శులతో కమిషనర్ నడిపేన రామారావు గురువారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా దినోత్సవం పలాస ఇందిరా చౌక్ నుంచి జీడి పిక్క సెంటర్ వరకు నిర్వహిస్తామని తెలిపారు. సమావే శంలో బ్రహ్మకుమారి అసోసియేషన్, వాకర్స్ క్లబ్ అసోసియేషన్, సత్యసాయి సేవా సమితి, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



## యోగా చైతన్యం ప్రపంచానికి చాటుదాం

**శ్రీకాకుళం, జూన్ 19(వార్త):** యోగాంధ్రా కార్యక్రమం రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిందని, ఈ స్ఫూర్తితో యోగా ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటి చెప్పే అరుదైన అవకాశం మనకు లభించిందని ఈపీడీసీఎల్ ఎస్ఈ నాగిరెడ్డి కృష్ణమూర్తి పేర్కొన్నారు. బుధవారం 80 అడుగుల రోడ్డులో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో బ్రహ్మకుమారీస్ ఏర్పాటు చేసిన యోగాంధ్రా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌరుల ఆరోగ్యంపై ప్రభుత్వం పూర్తి స్థాయి దృష్టి సారిస్తోంది. చారిత్రక ప్రదేశాల్లో యోగాంధ్రా కార్యక్రమాల నిర్వహణపై కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రత్యేక శ్రద్ధ చూపారు. ఆయుష్ విభాగం, యోగా గురువులు, శిక్షకులు, సాధకుల సమన్వయంతో ప్రతి కార్యక్రమం విజయవంతంగా సాగింది. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నెల రోజులుగా శ్రీకాకుళం



జిల్లాలో యోగాంధ్రా ఉత్సవాల్లా సాగుతోందని తెలిపారు. ఈ నెల 21న విశాఖపట్నంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొననున్న అంతర్జాతీయ యోగా వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని వివరించారు. విశాఖలో జరుగనున్న యోగాంధ్రా వేడుకలతో ఒక సరికొత్త చరిత్ర రాయబోతున్నామని, శ్రీకాకుళం నుంచి పెద్ద సంఖ్యలో సాధకులు పాల్గొనాల్సిందిగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఈఈ పి.యోగేశ్వరరావు, డీఈఈ సిహెచ్.వెంకటేశ్వరరావు, ఏఏఇ సురేష్, ఎస్.వెంకట్రావు, బ్రహ్మకుమారీస్ సంస్థ నుండి జయలక్ష్మి, రమణ, రాధ, నిర్మల, యోగా గురువులు పాండ్రంకి మురళీకృష్ణ, జాడ చంద్రశేఖర్, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546